ఆకాంక్షను అభినందిస్తున్న విజయ్ పాఠశాల చైర్మన్ అమృతలత

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఖలీల్‌వాడి, జనవరి 30: అస్మిత ఉమెన్స్ లీగ్‌లో భాగంగా కొయంబత్తూర్‌లో ఈ నెల 18 నుంచి 21 వరకు జరిగిన సౌత్‌జోన్ ఉషా పోటీల్లో నగరంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆకాంక్ష యాదవ్ కాంస్య పతకాన్ని సాధించింది. ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైన ఆమెను స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత అభినందించారు.

తైక్వాండో పోటీలకు..

కంఠేశ్వర్, జనవరి 30: నగరానికి చెందిన గోపీకృష్ణ జాతీయస్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు జేసీఐ ఇందూర్ ప్రెసిడెంట్, తైక్వాండో జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం అభినందించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

సిరికొండ, జనవరి 30 : మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ స్వామిని సస్పెండ్ చేసినట్లు ఏపీవో రాజశేఖర్ మంగళవారం తెలిపారు. కూలీలకు డబ్బులు చెల్లించకుండా స్వామి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ చేపట్టారని, అవకతవకలకు పాల్పడినట్లు లేదడంతో సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

3న చలో ఢిల్లీ

డిచ్‌పల్లి, జనవరి 30 : నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. టీయూ కమిటీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ బ్రోచర్లను మంగళవారం ఆవిష్కరించారు.

జాతిపితకు ఘన నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 30: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రజలు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, శాంతియుతంగా ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు, ఉద్యోగులు స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అదనపు డీసీపీ జయరామ్ ఆధ్వర్యంలో ప్రొబేషనరీ ఐపీఎస్ చైతన్యారెడ్డి, పోలీస్ పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు.

స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అధికారులు

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు

దమ్మన్నపేట్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

తండాలు, గ్రామాల అభివృద్ధికి కృషి

-రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి, జనవరి 30 : తండాలు, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ధర్పల్లి డిగ్రీ కళాశాల, లిటిల్ హార్ట్స్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. దమ్మన్నపేట్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గుడితండాలో జీపీ భవనం ప్రారంభించడంతోపాటు గాంధీ విగ్రహావిష్కరించారు. ఇందల్వాయి మండలం గౌరారం గ్రామంలో నిర్మించిన పంచాయతీ భవనం, హనుమాన్ ఆలయ ప్రహరీని ప్రారంభించారు. గ్రామాల్లో పలు సమస్యలపై మాజీ ఎంపీపీ గోపి విన్నవించారు. 200 పేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. జక్రాన్‌పల్లి మండలం మాదాపూర్ గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సారిక

రేషన్ కార్డులు ఎప్పుడిస్తరు?

అధికారులను నిలదీసిన సభ్యులు

ధర్పల్లి, జనవరి 30 : కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఎప్పుడిస్తుందో చెప్పాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ సారికా హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ధర్పల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతుండగా కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఏజీఎం, ప్రొసీడింగ్‌లకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని పట్టుబట్టారు. తహసీల్దార్ మాలతి మాట్లాడుతుండగా ఎంపీపీతో పాటు సభ్యులు రేషన్ కార్డుల జారీపై ప్రశ్నల వర్షం కురిపించారు. వివిధ శాఖల అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు.

హోంగార్డు కుటుంబానికి బీమా చెక్కు

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న సీపీ కల్మేశ్వర్

వినాయక్‌నగర్, జనవరి 30: పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేసిన జలంధర్ 5 నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బాధిత కుటుంబానికి ప్రమాద బీమా కింద మంజూరైన రూ.30లక్షల చెక్కును సీపీ కల్మేశ్వర్ మంగళవారం అందజేశారు.

స్టాఫ్ నర్సుగా కమ్మర్‌పల్లి యువతి ఎంపిక

కమ్మర్‌పల్లి, జనవరి 30: మండల కేంద్రానికి చెందిన కనక రజిత స్టాఫ్ నర్సుగా ఎంపికయ్యారు. ఆమె 11 ఏండ్లుగా చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్‌నర్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది ఆగస్టు 2న స్టాఫ్ నర్సు ఉద్యోగానికి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)లో ఆన్‌లైన్ పరీక్ష రాయగా ఆదివారం వెలువడిన ఫలితాల్లో 85 శాతంతో జోన్-2లో 61వ ర్యాంకు సాధించారు. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఉద్యోగం సాధించారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం కొవిడ్ మార్టిర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వైద్యులకు నిజామాబాద్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. -ఖలీల్‌వాడి, జనవరి 30

అవగాహన కోసం ఈవీఎంల కేటాయింపు

కంఠేశ్వర్, జనవరి 30: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎం అవగాహన సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం మంగళవారం ఈవీఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ యాదిరెడ్డి పర్యవేక్షణలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీటిని మంగళవారం తరలించారు. ఓటర్లకు అవగాహనతోపాటు సందేహాలు ఉంటే అధికారులు నివృత్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్‌కు సన్మానం..

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

వేర్వేరు చోట్ల రెండు కుళ్లిన మృతదేహాలు లభ్యం

వినాయక్‌నగర్, జనవరి 30: నగరంలోని వేర్వేరు చోట్ల మంగళవారం రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆరో ఠాణా పరిధిలోని మొగులాలీ దర్గా ఏరియాలో చెట్టుకు ఉరేసుకొని ఉన్న వ్యక్తి డెడ్‌బాడీని గుర్తించిటన్లు ఎస్సై రవీందర్ తెలిపారు. నాల్గో ఠాణా పరిధిలోని పాంగ్రా బోర్గం శివారులో రైల్వే ట్రాక్ పక్కన కుళ్లిన స్థితిలో ఓ మహిళ మృతదేహం లభించిందని ఎస్సై సంజీవ్ వెల్లడించారు. ఆయా ఘటనలపై కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు

డీపీవో కార్యాలయం వద్ద బాధితుల ధర్నా

ఖలీల్‌వాడి, జనవరి 30: డొంకేశ్వర్ మండలం తొండకూర్ గ్రామంలో తమ భూమిని కబ్జాచేసి ఉప సర్పంచ్ ఇల్లు నిర్మించాడని లలిత, రజిత, రాధిక ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు విన్నవించినా స్పందించడంలేదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు.

అబ్దుల్ కలాం పురస్కారం

సుభాష్‌నగర్, జనవరి 30: ప్రముఖ పురోహితుడు జోషి మధుసూదన శర్మకు మా అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం అవార్డును మంగళవారం ప్రదానం చేశారు. రుగ్వేద ఘనాపాటిగా ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అవార్డు అందించినట్లు సంస్థ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే పోచారం రైతు పక్షపాతి

కోటగిరి జనవరి 30: బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రైతు పక్షపాతి అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు పంటలకు ఎప్పుడు అవసరమైనా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సాగర్ కాలువను పరిశీలించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని చేసిన విమర్శలను ఖండించారు. పొతంగల్ బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, మండవ దిలీప్‌తోపాటు నాయకులు మాట్లాడారు. పోచారం 24 గంటల పాటు రైతుల కోసం కృషి చేసేవారని, నీరు విడుదల కాగానే స్వయంగా వచ్చి చివరి ఆయకట్టు వరకు పరిశీలించేవారని తెలిపారు. సుంకిని సమీపంలో కాలువ తీసేందుకు ప్రయత్నిస్తే కొందరు వ్యతిరేకించారని, దీంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకొని సుంకిని, రాంగంగానగర్, సోంపూర్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. సుంకిని, హెగ్డోలి, కారేగాం ఎత్తిపోతలపై దృష్టిపెట్టి రైతులకు మేలు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు విజయ్‌పటేల్, గంట్ల విఠల్, మాణికప్ప, కేశ వీరేశం, దేశాయ్, రాంబాబు, గూడు, జుమ్మాఖాన్, రాజేందర్, షాజీ, నబీ, గంధపు ప్రకాశ్, శంకర్, సాయిలు పాల్గొన్నారు.

బీజేపీ పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీల నియామకం

వినాయక్‌నగర్, జనవరి 30: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలను మంగళవారం నియమించారు. నిజామాబాద్ పార్లమెంట్ ప్రబరిగా వెంకట రమణి, జహీరాబాద్‌కు బద్దం మహిపాల్ రెడ్డిని నియమించారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'గావ్ చలో అభియాన్'

వినాయక్‌నగర్, జనవరి 30: రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అధ్యక్షతన 'గావ్ చలో అభియాన్' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఫిబ్రవరి 5 నుంచి 8వ తేదీ వరకు కార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో యెండల లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, స్వామీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

జక్రాన్‌పల్లి, జనవరి 30 : మండలంలోని సికింద్రాబాద్ గ్రామానికి చెందిన అప్పల లక్ష్మి ఈ నెల 28న ఇంటికి తాళం వేసి జలాల్‌పూర్‌కు వెళ్లగా సోమవారం దొంగలు చొరబడి 4.7 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

4 మొరం టిప్పర్లు, జేసీబీ సీజ్

వినాయక్‌నగర్/చందూర్, జనవరి 30: మోస్రా పరిధిలోని ఛేనంబర్ తండా ఏరియాలో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టగా టాస్క్‌ఫోర్స్ బృందం పోలీసులు మంగళవారం దాడిచేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు నాలుగు టిప్పర్లు, జేసీబీని సీజ్ చేశామని సీఐ అంజయ్య తెలిపారు.

డాక్టరేట్ బీడీ దాస్‌కు సన్మానం

నవీపేట, జనవరి 30: డాక్టరేట్ పొందిన ప్రముఖ వ్యాపార వేత్త భవంతి దేవిదాస్‌ను జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సత్కరించారు. నవీపేట మండల కేంద్రానికి చెందిన భవంతి దేవిదాస్ (బీడీ దాస్) తన తండ్రి భవంతి నారాయణ పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నవీపేట మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు, పార్టీ నాయకుడు తెడ్డుపోశెట్టి, నవీపేట సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, నాయకులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అప్రమత్తంపై అవగాహన

రెంజల్, జనవరి 30: అన్ని గ్రామాల్లో కుష్ఠు వ్యాధి నివారణపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నీలాలో మండల వైద్యాధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలను ప్రజలకు వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ లలిత, హెచ్ఈవోలు శ్రావణ్‌కుమార్, రవీందర్, ఏఎన్ఎంలు, నాయకులు పాల్గొన్నారు.

'కమిటీలో రైతులు, కార్మికులను చేర్చాలి'

బోధన్, జనవరి 30: నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో రైతులు, కార్మికులను చేర్చాలని కార్మిక సంఘం (సీఐటీయూ) నాయకుడు కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీల మూసివేతతో రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, వారి అభిప్రాయాల కోసం ఈ కమిటీలో వారిని చేర్చాలని కోరారు.

బోధన్‌లో కత్తిపోట్ల కలకలం

శక్కర్‌నగర్, జనవరి 30: బోధన్ పట్టణం ఆచన్‌పల్లి ప్రాంతంలోని సెయింట్ ఆన్స్ చర్చి వద్ద ఈనెల 29న ముగ్గురు మిత్రుల మధ్య మాటా మాట పెరిగి కత్తిపోట్లకు దారితీసింది. పోలీసుల కథనం.. ఆచన్‌పల్లికి చెందిన సోహెల్, సోహెల్, తన్వీర్ మాట్లాడుకుంటుండగా చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో తన్వీర్‌పై మిగతా మిత్రులు దాడిచేశారు. తన్వీర్ సోదరుడు ఇలియాజ్ అక్కడికి చేరుకొని సోహెల్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. దాడిని ఆపే ప్రయత్నంలో తన్వీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ఇద్దరిని పోలీసులు బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన తన్వీర్‌ను హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

వేల్పూర్/మోర్తాడ్, , జనవరి 30: బాల్కొండ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం బుధవారం మండలంలోని లక్కోరా గ్రామంలోని ఏఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆర్టీఏ సభ్యుడు రేగుల రాములు, బీఆర్ఎస్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. సమావేశానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావలని కోరారు. ముప్కాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు లక్కోరాలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని కోరారు.

రెంజల్ విండో అధ్యక్ష ఎన్నిక వాయిదా

రెంజల్, జనవరి 30: స్థానిక ప్రాథమిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికను వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి కే.సత్యనారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నిక తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సమ్మె కాలపు వేతనం చెల్లించాలి

శక్కర్‌నగర్, జనవరి 30: గత ఏడాడి జూలై 6వ తేదీ నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు చేపట్టిన సమ్మెకాలానికి వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు మంగళవారం ధర్నా చేపట్టారు. తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

జాతీయ పురస్కర గ్రాహీత, చరిత్ర పరిశోధకుడు కందకుర్తి యాదవరావును మంగళవారం కందకుర్తిలో సర్పంచ్ ఖలీంబేగ్ సన్మానించారు. అనతరం కందకుర్తి జీపీ పాలకవర్గాన్ని గ్రామ కార్యదర్శి నవీన్, హెచ్ఎం అబ్దుల్ కరీం సన్మానించారు. -రెంజల్, జనవరి 30

మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

భీమ్‌గల్‌లో మేకలకు నట్టల నివారణ మందు వేస్తున్న వైద్యులు

భీమ్‌గల్, జనవరి 28: పశు సంవర్ధక ద్వారా చేపడుతున్న పథకాలను రైతులకు జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి, వైద్యుడు డీ భరత్ వివరించారు. పట్టణంలో మంగళవారం గొర్రెలు, మేకలకు నీలి నాలుక, నట్టల నివారణ మందులు వేశారు. కేసీసీ ద్వారా రైతులకు 1.50 లక్షల వరకు వారు ఖాతా కలిగినటువంటి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని కావున అర్హత గల పశు పోశకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేడీ కోరారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, సిబ్బంది నరేశ్, సంతోష్, జయరాజ్, సుమన్, సుభేష్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

ఖలీల్‌వాడి, జనవరి 30: రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 55 సుఖవ్యాధుల పరీక్షా కేంద్రాలు ఉండగా, నగరంలోని జీజీహెచ్ కేంద్రం మొదటి స్థానం సాధించింది. దీంతో టీఎస్ఏసీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ హైమావతి చేతుల మీదుగా ఎస్‌టీడీ కౌన్సెలర్ వరలక్ష్మి రాష్ట్రస్థాయి అవార్డు, ప్రశంసా పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా చర్మవ్యాధుల విభాగానికి చెందిన వైద్యులు, కౌన్సెలర్‌ను సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ అభినందించారు.

సిబ్బందిని అభినందిస్తున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

విద్యార్థులకు దుప్పట్లును పంపిణీ చేస్తున్న కానిస్టేబుల్ నిర్మల

ముప్కాల్, జనవరి 30: ముప్కాల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నిర్మల మంగళవారం కేజీబీవీలో విద్యార్థినులకు రెండు కార్పెట్లను అందించారు. ఎస్ఐవో వినోద, ఏఎస్సై సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా..



మద్దేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట,జనవరి 30: పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అభంగపట్నం, మట్టయ్యఫారం, మద్దేపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. మద్దేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు యంచ, నందిగామ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, జడ్పీటీసీ నీరడి సవిత, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, దూడల బాల్‌రాజుగౌడ్, రాంచందర్, భగవాన్, గోపాల్, ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, తహసీల్దార్ ధన్వాల్, ఆయా శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319428-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంక్షిప్తంగా..

- ఆర్మూర్‌టౌన్,జనవరి30: పట్టణంలో మిషన్ భగీరథ తాగునీటి శుద్ధి కేంద్రం వద్ద మరమ్మతు చేస్తున్న కారణంగా బుధవారం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.
- వినాయక్‌నగర్, జనవరి 30: నగరంలోని వన్‌టౌన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా గుర్తించి రికవరీ చేశారు. 30 మొబైల్ ఫోన్లను బాధితులకు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు మంగళవారం అందజేశారు.
- బాల్కొండ, జనవరి 30: కిసాన్‌నగర్ గ్రామ పరిధిలోని పిల్లి సంజయ్ మొబైల్‌ను ఈనెల 26న బాల్కొండ గ్రౌండ్‌లో పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ సిస్టం ద్వారా ట్రేస్ చేసి మంగళవారం బాధితుడికి ఫోన్ అందజేసినట్లు ఎస్సై గోపి తెలిపారు.
- నందిపేట్, జనవరి 30: ఖుద్వాన్‌పూర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను వచ్చేనెల 4న ప్రారంభించనున్నట్లు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.1500 చెల్లించాలని, విన్నర్‌కు రూ.30వేలు, రన్నర్‌కు రూ.20వేలు అందజేస్తామని తెలిపారు.
- ఆర్మూర్‌టౌన్,జనవరి30: పట్టణంలోని యోగేశ్వర కాలనీలో పేకాట ఆడతున్న ముగ్గురిని మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.28,700 స్వాధీనం పరచుకొని ఎస్సై గంగారాంకు అప్పగించినట్లు తెలిపారు.
- సుభాష్‌నగర్, జనవరి 30: నగరంలోని సంగీత నృత్య పాఠశాలలో మంగళవారం త్యాగరాజ స్వామి 177వ ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరిత, స్వప్నారాణి, అనిత, విద్యార్థులు పంచరత్నాలను సామూహికంగా ఆలపించారు.
- సారంగాపూర్, జనవరి 30 : టీయూ సారంగాపూర్ బీఈడీ కళాశాలలో అకడమిక్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వన్నెల్‌దాస్ శ్రీనివాస్‌ను బోధన, బోధనేతర సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు.
- రెంజల్/ ధర్పల్లి/కోటగిరి/రుద్రూర్/సారంగాపూర్, జనవరి 30: రెంజల్ మండలంలోని నీలా గ్రామ పంచాయతీ పాలకవర్గానికి జీపీ కార్యదర్శి రాణి మంగళవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నీలా సర్పంచ్ లలిత రాఘవేందర్, వార్డు సభ్యులను సన్మానించారు. ధర్పల్లి మండలంలోని సర్పంచులను ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కోటగిరి సర్పంచ్ లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులను జీపీ కార్యదర్శి ముజ్‌బర్‌బేగ్ ఆధ్వర్యంలో సన